


కీసరలో వైభవంగా పంచామృతాభిషేకం

కీసర: కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కార్తీక శుద్ధ నవమిన పంచామృతాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిత్యపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం, కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో..

చీర్యాలలోని లక్ష్మీనర్సింహాస్వామిని భక్తులు పెద్ద సంఖ్యలోదర్శించుకున్నారు. దీపాలు వెలిగించి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




కుమ్మరుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

చింతల్: చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో ఆదివారం నిర్వహించిన కుమ్మరుల(శాలివాహన) కార్తీక వనభోజన కార్యక్రమానికి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుమ్మర సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, ఉపాధ్యక్షులు ఆర్. వీరేశం, శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు రాజవరపు శివన్నారాయణ, అధ్యక్షులు బాపనపల్లి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజవరపు శివప్రసాద్, కాశయ్య, కోశాధికారి పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస వన సమారాధన మహోత్సవం



కూన శ్రీశైలంగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్య వైశ్య సంఘం నేతలు

కుత్బుల్లాపూర్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాజులరామారం వీనస్ ఎన్‌క్లేవ్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాలకు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసా శ్రీనివాస్ గుప్తా, సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా, బచ్చు వంశీ, శేఖర్, జగదీష్ గుప్తా, ఉప్పలయ్య, ఉప్పల నాగరాజు, ప్రసాద్, వీవీఎస్ మూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్తీకమాసం ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో శివలింగం

కుత్బుల్లాపూర్: కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని సూరారంలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. జ్యోతిర్లింగార్చన, కోలాటం ఉంటుందని, వైభవంగా జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పేర్కొన్నారు.

ఘనంగా గ్యార్వీ వేడుకలు

రంగారెడ్డినగర్: ఐక్యమత్యానికి నిదర్శనం గ్యార్వీ పండుగని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి వెంకట్రామిరెడ్డి నగర్‌లో గ్యార్వీ పండుగను ఆదివారం నిర్వహించారు. వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మతీన్ ఖాన్, ఉస్మాన్ భాయ్, మహ్మద్ అక్బర్, కాజా మియా, సయ్యద్ యూసఫ్, రాజు, వెంకట్, డేవిడ్, నిజం బాయ్ తదితరులు పాల్గొన్నారు.



గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్: న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడిన నారాయణ మల్లారెడ్డి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తూతూ మంత్రంగా కేవలం సిబ్బందిపై కేసులు నమోదు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. నేరుగా యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి వర్గాలు సామాన్యులపై, రోగుల అటెండర్‌లపై దాడులకు దిగడం లాంటి సంఘటనలు చాలా సందర్భాల్లో చోటు చేసుకున్నాయన్నారు. మీడియా స్వేచ్ఛను హరించే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వర్సిటీలలో ఖాళీలను భర్తీ చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని వివిధ వర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ 121 తరగతి గదిలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నత విద్య మండలి అధికారులకు, వైస్ ఛాన్స్‌లర్లకు 8 ప్రతిపాదనలు చేశారు. వర్సిటీల ఖాళీల భర్తీ, ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ విడుదల, వర్సిటీల్లో విద్యార్థుల ఎన్నికలు, నూతన విద్య విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని తదితర అంశాలను ప్రతిపాదించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఓయూ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, నగర అధ్యక్షులు చైతన్యయాదవ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నిజాంపేట్: స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. ప్రగతినగర్ డాక్టర్స్ కాలనీ వెన్స హోమ్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక సమస్యలు, మౌలిక సదుపాయాల కోసం ఆదివారం మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సురేంద్ర కుమార్, సభ్యులు శివకుమార్, నెహ్రూ, రవి వర్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం



క్రీడల ప్రారంభోత్సవంలో ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్‌రూరల్: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నైబర్‌హుడ్ గేటెడ్ కమ్యూనిటీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో వార్షికోత్సవ క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, వ్యాయామంతో ఒత్తిడిని దూరం చేసుకోవడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కాలనీవాసుల ఆరోగ్యం కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తి నింపేందుకే నైబర్‌హుడ్‌లో పదేళ్లుగా రైమ్ అండ్ రిథమ్ పేరుతో కమ్యూనిటీలోని అన్ని వయస్సుల వారికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, కోఆర్డినేటర్ ఓరుగంటి వెంకటేశ్ యాదవ్, కమ్యూనిటీ సభ్యులు మహేశ్, రాజు, సందీప్, అభిషేక్, హేమశంకర్, పాపారావు, దీప్తి, సురేశ్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గురునానక్ 555వ జయంత్యుత్సవాలు



జయంత్యోత్సవాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాంగోపాల్‌పేట్: గురునానక్ దేవ్‌జీ ప్రబంధక్ కమిటీ అఫ్జల్‌గంజ్, సికింద్రాబాద్ గురుద్వారా సాహెబ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 15 వరకు సిక్కుల మత గురువు గురునానక్ 555వ జయంత్యుత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సికింద్రాబాద్ గురుద్వారాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ ప్రబంధక్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బల్దేవ్ సింగ్ బగ్గా, జగన్మోహన్ సింగ్, అఫ్జల్‌గంజ్ గురుద్వారా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్విందర్ సింగ్ బగ్గా, జోగిందర్‌సింగ్ ముజ్రల్ మాట్లాడారు. 11న సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ గురుద్వారా నుంచి నగర్ కీర్తన్ ప్రారంభమై మనోహర్ థియేటర్ మీదుగా క్లాక్‌టవర్, ప్యాట్నీ, ఆర్పీరోడ్, మోండా మార్కెట్, ఆల్ఫా హోటల్ మీదుగా గురుద్వారా వరకు కొనసాగుతుందన్నారు. 13న అఫ్జల్‌గంజ్ అశోక్‌నగర్ గురుద్వారా నుంచి సాయంత్రం 4గంటలకు రెంజో నగర్ కీర్తన్ గురుద్వార నుంచి అఫ్జల్‌గంజ్, సిద్ధిఅంబర్‌బజార్, జాంబాగ్, పుత్లీబౌలి, సెంట్రల్ గురుద్వారా గౌలిగూడ మీదుగా అఫ్జల్‌గంజ్ గురుద్వారా చేరుకుంటుందన్నారు. 15న సాయంత్రం 4 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో విశాల్ దివాన్ ఉంటుందని తెలంగాణ నుంచి సుమారు 30వేల మంది సిక్కులు పాల్గొననున్నట్లు చెప్పారు. 14న సికింద్రాబాద్ గురుద్వారాలో రాత్రి 7.30 నుంచి 10.30 గంటల వరకు, 15న అఫ్జల్‌గంజ్ గురుద్వారాలో రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు కీర్తన్ దర్బార్ ఉంటుందని తెలిపారు. అలాగే ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఎస్ఎఫ్ఐ ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ కమిటీ ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్ఎఫ్ఐ ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా మనోజ్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ఈశ్వర్, ముత్తయ్, జాయింట్ సెక్రెటరీలుగా రాకేష్, సాయిభర్గవ్‌రెడ్డి, రోహిత్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి నియమించినట్లు ఓయూ అధ్యక్షుడు రవినాయక్ తెలిపారు.



గండిమైసమ్మ చౌరస్తా నుంచి దుండిగల్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే దారి పూర్తిగా అంధకారంగా మారింది. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే దారిలోనే వీధి లైట్లు వెలగకపోవడంతో ఇతర వార్డుల పరిస్థితి ఏంటని స్థానికులు పెదవి విరుస్తున్నారు. కొన్ని రోజులుగా వీధి లైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

– దుండిగల్

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు తదితరులు

కూకట్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. డివిజన్‌లోని సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గెలిపించిన ప్రజలను ఎప్పటికీ మరువకూడదన్నారు. కార్పొరేటర్‌లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉండాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్‌లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, సబిహా బేగం, మందడి శ్రీనివాస రావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్‌లు బాబురావు, తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కుత్బుల్లాపూర్: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం రోడా మేస్త్రీనగర్ ఫీడర్ పరిధిలోని ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గాజుల రామారం ఏఈ చైతన్య భార్గవ్ ఆదివారం తెలిపారు. అంబేడ్కర్ నగర్, భవానీ నగర్, ఉమాదేవి నగర్, శ్రీనివాస్‌నగర్, చిత్తారమ్మ దేవి నగర్, మల్లారెడ్డి నగర్ సంకృతి ఎవెన్యూ, ఉషోదయ కాలనీ ఫేజ్–2, చంద్రగిరి నగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

పేట్‌బషీరాబాద్ పరిధిలో..

పేట్‌బషీరాబాద్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైష్ణవి ఎన్‌క్లేవ్, వనమాస్ స్క్వేర్, ఎస్ఎల్ఎన్ డెవలపర్స్, డి మార్ట్ ప్రాంతం, హర్ష ఆసుపత్రి, గంగా ఎన్‌క్లేవ్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వుడ్స్ ఎన్‌క్లేవ్, సన్‌మన్ విల్లాస్, వైష్ణవి మిడోస్, యాదిరెడ్డి బండ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

మేడ్చల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బండమాదారం సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 11న (నేడు) కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాంబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాక్‌సాండ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, నూతన్‌కల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



బోరును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్: మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కామేశ్వరరావు, సోమరాజు, భూషణ్ బాబి శ్యామ్, రాజు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

దుండిగల్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో ఆయనను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

దుండిగల్: దుండిగల్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఆటపాటలతో కళాశాల ప్రాంగణాన్ని హోరెత్తించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ సీహెచ్ సత్తిరెడ్డి, డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ ఎల్‌వీ నర్సింహ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐలో ఉద్యోగావకాశాలు

మేడ్చల్: హైదరాబాద్ జిల్లాలో పనిచేసేందుకు ఈఎంఆర్ఐ ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని ఆ సంస్థ జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 108 వాహనంలో పైలెట్ (డ్రైవర్) ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) భర్తీకి ఈనెల 26 న నగరంలోని కింగ్‌కోఠి ఆసుపత్రి ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పైలెట్ పోస్టు కోసం 23 ఏళ్ల వయస్సు ఉండి బ్యాడ్జ్‌తో కూడిన లైసెన్సు కలిగి ఉండాలని, పదో తరగతి పాస్ అయిన వారు, ఈఎంటీ కోసం బీఎస్సీ నర్సింగ్, తదితర కోర్సులు చదివిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు 915428865, 9000001674 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం

ఉస్మానియా యూనివర్సిటీ: కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై విద్యార్థి నాయకులు ఆదివారం మండిపడ్డారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో నక్సలైట్ భావజాలం గల వ్యక్తులు ఉన్నారని అనుచిత వ్యాఖ్యలు చేయడం అవగాహన రాహిత్యమని పీడీఎస్‌యూ (విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ పేర్కొన్నారు. విద్యా కమిషన్‌పై అర్థరహిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ కేంద్రమంత్రి పదవి అనర్హుడని ఓయూ విద్యార్థి నేత వలిగొండ నరసింహ ధ్వజమెత్తారు. విద్యా కమిషన్‌కు చైర్మన్‌గా, ఇతర అధికారులు సీఎం రేవంత్‌రెడ్డి ఐఏఎస్ అధికారి, వర్సిటీల ప్రొఫెసర్లు, పీహెచ్‌డీ డాక్టరేట్లు చేసిన వ్యక్తులను నియమిస్తే వారు నక్సలైట్ భావజాలం అని బండి సంజయ్ పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు.

నేడు పీఎఫ్ కార్యాలయంలో భవిష్యనిధి అదాలత్

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం భవిష్యనిధి అదాలత్ నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ టెర్మినల్‌లోని రెండవ అంతస్తులోని పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఖాతాదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవడమే కాక సలహాలు, సూచనలు స్వీకరిస్తామని అన్నారు. కూకట్‌పల్లి, జీడిమెట్ల, సనత్‌నగర్, బీహెచ్ఈఎల్ తదితర ఖాతాదారులు పాల్గొనాలని సూచించారు.